జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 21 | జనవరి | 2026 | పేజీలు : 7

## సంక్షేమం...అభివృద్ధి సమంగా అందిస్తున్నాం

- మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్న
- రూ. 84లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జారే



**అశ్వారావుపేట, జనవరి 20, ప్రజా జ్యోతి :** నియోజకవర్గ ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా సమంగా అందిస్తున్నామని మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధి లోని పేట మాలపల్లి దొంతుకుంట పేరాయి గూడెం పరిధిలో

మిగతా 2 లో...




## మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా ఉపాధి కల్పనాధి కారి శ్రీరామ్

**పాల్వంచ :కొత్తగూడెం కలెక్టరేట్ :జనవరి 20: ప్రజా జ్యోతి** త్వరలో జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ అన్నారు. ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు గాను ఆర్ ఓలు , ఏఆర్ ఓలు కు మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి కె. శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఆర్ ఓలు, ఏఆర్ ఓల విధులు, బాధ్యతలను వివరించారు. ఇందులో భాగంగా నోటీసుల జారీ నుంచి ప్రారంభించి నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన , పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం, ఎన్నికల గుర్తుల కేటాయింపు విధానం, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, పోలింగ్ స్టేషన్ల పరిశీలన, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడం, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.ఎన్నికల నిర్వహణలో పూర్తి

మిగతా 2 లో...





## విద్య గిరిజన పిల్లల భవిష్యత్తుకు మార్గం

- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల సందర్శనలో
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాల్వంచ :కొత్తగూడెం కలెక్టరేట్ :జనవరి 20:ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని సాధారణ కార్యకలాపాలు, మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు, పాఠశాలలో గిరిజన విద్యార్థుల విద్యా అవసరాలు, పాఠ్యపుస్తకాల లభ్యత, బోధనా విధానాలు, అకాడమిక్ సపోర్ట్ వ్యవస్థపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని రకాల పుస్తకాలు, విద్యావనరులు అందిస్తామని తెలిపారు. గిరిజన విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు సాగేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు, పాఠశాలలోని క్రీడా మైదానం అభివృద్ధి, క్రీడా పరికరాల లభ్యత

మిగతా 2 లో...

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

- ఎస్పీ రోహిత్ రాజు
- పాల్వంచ కే ఎల్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసన- అరైవ్_ అలైవ్ లో ఎస్పీ రోహిత్ రాజ్




**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 20: ప్రజా జ్యోతి** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి,ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే అరైవ్ అలైవ్–2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. కార్యక్రమంలో భాగంగా మంగళవారం

మిగతా 2 లో...

## గిరిజన విద్యార్థుల సంక్షేమమే లక్ష్యం

- ఐటిడిఏ పీవో బి. రాహుల్
- ఆశ్రమ పాఠశాలల్లో చదువు– వసతులకు పటిష్ట ఏర్పాట్లు
- పార్కలగండి ఆశ్రమ పాఠశాల సందర్శించిన ఐటిడిఏ పీవో
- విద్యార్థులకు షట్టర్లు పంపిణీ



**దమ్మపేట, జనవరి 20 (ప్రజాజ్యోతి):** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతి, సమయానుకూలంగా మెనూ ప్రకారం భోజనం అందించడంతో పాటు అన్ని కాలాలలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.మంగళవారం దమ్మపేట మండలం పార్కలగండి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా షట్టర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోజురోజుకు చలి పెరుగుతున్నందున విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను సంబంధిత హెచ్ ఎం, వార్డెన్లు నిరంతరం పర్యవేక్షించాలని, రాత్రి వేళల్లో పిల్లలు బయటకు

మిగతా 2 లో...

# విద్య గిరిజన పిల్లల భవిష్యత్తుకు మార్గం



(మొదటి పేజీ తరువాయి...)

విద్యార్థుల శారీరక ఆరోగ్యం, క్రీడల ద్వారా క్రమశిక్షణ పెంపొందించే అంశాలపై తాను ప్రత్యేక దృష్టి పెట్టానన్నారు ,విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు. అనంతరం పాఠశాల మెస్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, పోషక విలువలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తగిన పోషకాహారం తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, అంతర్గత రహదారులు గుంతలమయంగా ఉన్న విషయాన్ని గమనించి, వాటి అభివృద్ధికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సన్నిహితంగా మమేకమైన జిల్లా కలెక్టర్, గిరిజన పిల్లల అభ్యుదయానికి తనకు ప్రత్యేక ఆసక్తి ఉందని తెలిపారు. విద్యనే ఆయుధంగా చేసుకొని గిరిజన విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని జిల్లా కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్, బోధన బోధనేతర సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అవగాహన కలిగి బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించాలని అధికారులు సూచించారు. మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఉపయోగించే ఫారాలపై, ముఖ్యంగా నామినేషన్ ఫారాల భర్తీ విధానం, జాగ్రత్తలు తదితర అంశాలను ట్రైనింగ్ అడిషనల్ నోడల్ అధికారి పి. సాయి కృష్ణ వివరించారు. అదేవిధంగా గత ఎన్నికల సమయంలో ఎదురైన అనుభవాలు, సమస్యలు, వాటి పరిష్కారాలపై ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు, శిక్షణలో ప్రత్యేకంగా, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బాక్స్ ల ద్వారా నిర్వహించే పురపాలక ఎన్నికల సమయంలో ప్రిసైడింగ్ అధికారులు తమ విధుల్లో అప్రమత్తంగా, ఉండాల్సిన అవసరాన్ని, వార్డుల వారీ పోలింగ్ కేంద్రాలను సమగ్రంగా పర్యవేక్షించి ఎన్నికల ప్రతి దశను నియమాలకు అనుగుణంగా నిర్వహించవలసిన విధానాన్ని అధికారులు వివరించారు, ఈ శిక్షణ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సుమారు 200 మంది ఆర్ ఓలు, ఏఆర్ ఓలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ హత్య



**చర్ల, జనవరి 20:(ప్రజా జ్యోతి):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కవర్గట్ట గ్రామంలో మాజీ సర్పంచ్ భీమ మడ్కంను అతని పొలంలో ప్రజల మధ్య నక్సలైట్లు కాల్చి చంపారు.భీమపై గతంలోనూ నక్సలైట్లు దాడి చేశారు. భీమ మంగళవారం దంతెవాడ బచేలి నుండి గ్రామానికి తిరిగి వచ్చాడు.ఈ ఘటనతో గ్రామంలో భయానక వాతావరణం నెలకొంది. సమాచారం తెలుసుకున్న పామేడ్ పోలీస్ స్టేషన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అదనపు బలగాలను సంఘటనాస్థలానికి అధికారులు పంపించారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి





(మొదటి పేజీ తరువాయి...)

పాల్వంచలోని స్థానిక కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు.పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొని మాట్లాడారు, ఈ కార్యక్రమంలో భాగంగా. ముందుగా కొన్ని వీడియోలు,ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు భద్రతా నియమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు. అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు. అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచన తో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు.చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు. ఓ టీపి, హనీ ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోష ల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.

**గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే**

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, జిల్లా రవాణాధికారి భూషిత్ రెడ్డి, మోటారు వాహనాల అధికారి వి వెంకట రమణ, కళాశాల చైర్మన్ నాగమణి, డైరెక్టర్ సిద్దార్థ రెడ్డి, పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై సుమన్ , కేలరు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల సంక్షేమమే లక్ష్యం





(మొదటి పేజీ తరువాయి...)

వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉదయం, రాత్రి స్టడీ అవర్స్ తప్పనిసరిగా నిర్వహించాలని, సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పరీక్షలు దగ్గర పడుతున్నందున ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత ఉపాధ్యాయులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా జరగాలని, పిల్లలు ఎవరు ఇండ్లకు వెళ్లకుండా చూడాలని, డ్రాప్ అవుట్ విద్యార్థులు ఉంటే వెంటనే తిరిగి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం అందించడంతో పాటు ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ఎక్కువ సమయం విద్యార్థులతో గడపాలని తెలిపారు.అనంతరం విద్యార్థులతో కలిసి హాకీ క్రీడల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏటిడీవో చంద్రమోహన్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, హెచ్ ఎం రవి, వార్డెన్ భాస్కర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం...అభివృద్ధి సమంగా అందిస్తున్నాం





(మొదటి పేజీ తరువాయి...)

రూ 84 లక్షలతో అభివృద్ధి చేసిన పనులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ పరిధిలో రానున్న రోజుల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ప్రతి వార్డును అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి పనులను శాశ్వతంగా నిలిచేలా ఎక్కడ రాజీ పడకుండా చేస్తున్నామన్నారు. మహిళలకు ఆర్థికంగా భద్రత కల్పిస్తూ, వారి స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం డ్వాక్రా గ్రూపుల ద్వారా అనేక కార్యక్రమాలు కొనసాగిస్తుందన్నారు. మహిళలు స్వయంకృషితో ఆర్థికంగా నిలబడితే కుటుంబం తో పాటు సమాజం కూడా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మొగళ్ళపు చెన్నకేశవరావు, జ్యేష్ట సత్యనారాయణ చౌదరి, జూపల్లి ప్రమోద్ నక్క రాంబాబు, అల్లాడి వెంకట రామారావు, మిండా హరిబాబు, పలువురు మండల అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల బలోపేతం, గ్రామీణ ఉపాధి విస్తరణ లక్ష్యంగా భవనాల నిర్మాణం

- భూ సమస్యలపై జిల్లా స్థాయి సమీక్ష లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 20: ప్రజా జ్యోతి** జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీలు) బలోపేతం, గ్రామీణ జీవనోపాధి అవకాశాల విస్తరణ లక్ష్యంగా చేపట్టనున్న వివిధ భవనాల నిర్మాణాలు, భూమి సేకరణ, భూ పరిపాలన అంశాలపై మంగళవారం జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నిర్వహించారు. స్థానిక ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలతో కలిసి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణల్ శ్రేష్ట, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సెర్ప్ డీపీఎంలు, ఏపీఎంలు తదితర సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో ఎస్‌హెచ్‌జీ ఫెడరేషన్ భవనాల నిర్మాణానికి 200 చదరపు గజాల విస్తీర్ణంలో అనువైన ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఆదేశించారు. ఈ భవనాలు పేద మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగపడతాయని తెలిపారు. అవసరమైతే అదనపు భవనాల నిర్మాణానికి కూడా స్థల సేకరణ చేపట్టాలని సూచించారు. మండల కేంద్రాల్లో మండల సమాఖ్య (మండల సమైక్య) భవనాల నిర్మాణానికి అల్లాపల్లి, అన్నపురెడ్డిపల్లి, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, కరకగూడెం మండలాల్లో చదరపు గజాల విస్తీర్ణంలో భూమిని గుర్తించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు తహసీల్దార్లకు స్థల కేటాయింపుకు సంబంధించి తక్షణమే దరఖాస్తు చేయాలని తెలిపారు. చంద్రుగొండ, ఇల్లందు, ములకలపల్లి, ఆళ్లపల్లి, అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట మండలాల్లో ఆహార ధాన్య నిల్వ గోదాముల నిర్మాణానికి 450 చదరపు గజాల విస్తీర్ణంలో భూమి సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ గోదాములు వర్షాకాలంలో ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేయడానికి దోహదపడతాయని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో 200 చదరపు గజాల విస్తీర్ణంలో లైవల◌ిహుడ్ వర్క్‌షెడ్‌ల నిర్మాణం ద్వారా మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, మహిళా సమాఖ్య భవనాల సమీపంలో అనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. స్థల సేకరణలో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన స్కెచ్‌లు, అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. దాతల నుండి స్వీకరించే భూములను చట్టబద్ధంగా, నిబంధనల ప్రకారం మాత్రమే స్వీకరించాలని స్పష్టం చేశారు. రెండు రోజుల్లో స్థల సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, పంచాయతీ సెక్రటరీలు, జీపీఓలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన స్థలాలకు సంబంధించిన రెగ్యులరైజేషన్ అంచనాలను వెంటనే సమర్పించాలని తెలిపారు. భూభారతి పోర్టల్‌లో 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్‌ను వేగవంతంగా పూర్తి చేయాలని, 70 శాతం కంటే తక్కువ మ్యాపింగ్ ఉన్న ప్రాంతాల్లో బీఎల్ఓల ద్వారా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. భూ సేకరణకు సంభందించిన సర్వే పనులు వేగవంతం చేయాలని, జాతీయ రహదారులు, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంబంధించిన భూ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అలాగే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, నవోదయ పాఠశాలలకు సంబంధించిన భూ సేకరణను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఏడు మండలాల్లో చేపట్టనున్న రీ–సర్వే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమమని, భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ఇది దోహదపడుతుందని అన్నారు. జీ సర్వేలో భాగంగా భూ సంబంధిత పత్రాలు సరిచూడటానికి అవసరమైన పత్రాలు అందుబాటులో ఉండేలా గ్రామాల్లో టామ్‌టామ్, ప్రచారం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆర్ఎస్ఆర్ విస్తీర్ణం కంటే అధికంగా ఉన్న భూములను గుర్తించి, ఆన్‌లైన్ పహానీల ఆధారంగా నివేదికలు తయారు చేసి, గ్రామ పరిపాలన అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రతి మండలంలో ఉన్న ప్రధాన భూ సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి, ప్రతి సంవత్సరం వరదలకు గురయ్యే ప్రాంతాలపై ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ భవనాల అవసరాలను గుర్తించి కేటాయింపులు సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు అవసరమైన భూమిని సేకరించి ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాలకు ఆదాయం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల సెన్సస్ సర్వే జాతీయ స్థాయిలో జరుగుతున్న నేపథ్యంలో, చిన్న నీటిపారుదల వనరుల వివరాలను సేకరించి ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలని, ఈ సర్వేను జనవరి 25లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## టీజీ టెట్ 2026 పరీక్ష ప్రశాంతంగా నిర్వహణ

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**పాల్వంచ జనవరి 2020 ప్రజా జ్యోతి:** జిల్లాలోని అబ్దుల్ కలాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్, కొత్తగూడెంలో టీజీ టెట్–2026 పరీక్ష మంగళవారం ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రానికి మొత్తం 100 మంది అభ్యర్థులకు కేటాయింపు ఉండగా, 91 మంది హాజరయ్యారు. 9 మంది గైర్ వాజర్ అయ్యారని ,పరీక్ష ప్రారంభం నుండి ముగింపు వరకు ఎలాంటి అంతరాయాలు లేకుండా సజావుగా కొనసాగినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేపట్టినట్లు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ




**ఇల్లందు టౌన్, జనవరి 20, ప్రజాజ్యోతి:** త్వరలో జరగనున్న ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ ఏడు వార్డులలో పోటీ చేయడం జరుగుతుందని జనసేన పార్టీ జిల్లా కోఆర్డినేటర్ వేముల కార్తీక్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం పాల్వంచలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసుకొని ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలో పాటు మున్సిపాలిటీలో జనసేన పార్టీకి బలమైన సభ్యత్వాలు ఉన్నాయన్నారు. జనసేన పార్టీని విమర్శించే వారికి రాబోయే రోజుల్లో అర్థమయ్యేలా చేస్తామని తెలిపారు. గిరిజనుల్లో జనసేన పార్టీ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అత్యంత ఆదరణ ఉందని, ఆంధ్రప్రదేశ్ లో పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో గిరిజనులకు అండగా పవన్ కళ్యాణ్ ఉన్నాడని తెలిపారు. ఇల్లందు మున్సిపల్ ప్రజలు ఆలోచించి జనసేన పార్టీని ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో ఇల్లందు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీను, ఇల్లందు మున్సిపల్ జనసేన పార్టీ ఇంచార్జ్ మద్దెల సాయి కుమార్, నాయకులు సాబీర్ పాషా, బానోత్ శ్రావణి, యాకుబ్, శంకర్, హేమంత్ కుమార్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## భారంగా మారుతున్న కుటుంబ పోషణ




**ఇల్లందు, జనవరి 20, ప్రజా జ్యోతి:** మండలంలోని సుభాష్ నగర్ హై స్కూల్ లో నవంబర్ 14న జరిగిన ఓ ఘర్షణలో ఉన్నతాధికారులు తనను సస్పెండ్ చేశారని, అప్పటినుండి సగం వేతనం లేక కుటుంబ పోషణ భారంగా మారిందని, ఉన్నతాధికారులు ఆలోచించి తనకు న్యాయం చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇస్లావత్ శంకర్ కోరారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 14న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇంచార్జ్ యంఈఓ వ్యవహార శైలి వల్ల తాను కొంత ఘర్షణ పడడం జరిగిందని తెలిపారు. తాను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇంచార్జ్ యంఈఓ పై దాడి చేయలేదని, స్థానిక పోలీస్ స్టేషన్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో తనను సస్పెండ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. తన సస్పెండ్ ఉత్తర్వులలో సగం జీతం వస్తుందని పేర్కొన్నారని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇంచార్జ్ యంఈఓను తన జీతం చేయమని పలుమార్లు అడిగినప్పటికీ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లాస్థాయి అధికారులకు సైతం లికిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తాను అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నానని, తల్లిదండ్రులు సైతం వృద్ధ వయసులో ఉన్నారని, పిల్లల విద్యతో పాటు కుటుంబ పోషణ చాలా భారంగా మారిందని, అధికారులు తన గోడును అర్థం చేసుకొని జీతం బిల్లులను త్వరితగతిన పూర్తి చేసి ఆదుకోవాలని వేడుకున్నారు. అదేవిదంగా అధికారులు ఆలోచించి తన సస్పెండ్ ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పాల్వంచలో ఘనంగా ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి మాత ఆత్మార్పణం

**పాల్వంచ జనవరి 20 ప్రజాజ్యోతి :** ఆర్యవైశ్యుల కుల దైవమైన శ్రీ వాసవి మాత ఆత్మార్పణం దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక నటరాజ్ సెంటర్ అపోలో మెడికల్ నుండి లలిత పరమేశ్వరి అమ్మవారి ఆలయం వరకు పల్లకిలో వాసవి మాత అమ్మవారిని పాటలతో కీర్తనలతో వాసవి అమ్మవారి సేవాదళ్ సభ్యలచే ఊరేగింపుగా తీసుకువెళ్లి అక్కడ ఉన్న పంచలోహంతో ఉన్న వాసవి మాత అమ్మవారికి వేద పండితులు గోవిందా చార్యులు ఆధ్వర్యంలో అభిషేకములు, పూజలు, అష్టోత్తరములు, జరిపించారు, ఈ సందర్భంగా పలువురు వర్తక సంగం సంఘం నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవం వాసవి అమ్మవారు ఆత్మగౌరవానికి ప్రత్యేకగా ఆదిపరాశక్తిగా అవతరించి హోమగుండమును ఏర్పాటు చేసుకొని ఆత్మార్పణం చేసుకోని ఆర్యవైశ్యులకు కులదైవం వాసవి మాతగా అయిందన్నారు, ఈ కార్యక్రమంలో పాల్వంచ ఆర్యవైశ్య మండల అధ్యక్షులు వాసవి క్లబ్ నాయకులు చలవాది ప్రకాష్, పెంద్యాల రోజాలక్ష్మి, చలవాది రాజ్యలక్ష్మి, దారా నరసింహారావు, కొప్పరపు వీరబాబు, బండారు శ్రీనివాస్, మిట్టపల్లి మధు,దేవి ప్రసాద్, పెంద్యాలసతీష్, బచ్చు శ్రీనివాస్, మాలే రాజేష్, గర్రె శివ, అరవపల్లి వెంకటేశ్వరరావు,( కొంకి మల్ల ) అపోలో ప్రకాష్ వంకదారఇందిరా, తాటికొండ స్వప్న, అయిత ఝాన్సీ వాసవి, జూలూరి మణి, బిందు, నాగ, భారతి, బచ్చు హరీష, ఇంకా అనేకమంది భక్తులు పాల్గొన్నారు.





## విశ్రాంత ఉద్యోగుల డైరీని ఆవిష్కరించిన తహసిల్దార్ ధారా ప్రసాద్



**పాల్వంచ జనవరి 20 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను పాల్వంచ తహసీల్దార్ దార ప్రసాద్ మంగళవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం పాల్వంచ డివిజన్ కార్యాలయం నందు ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. వయోభారాన్ని లెక్కచేయకుండా విశ్రాంత ఉద్యోగులు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తాయని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు షింతోజు బ్రహ్మ రావు, కార్యదర్శి షాబుద్దీన్ ఖాన్, ట్రెజరర్ కన్నయ్య, సంఘ నాయకులు వెంపటి మురళి, బత్తుల వెంకటేశ్వర్లు, సుందర్ రావు, బుర్ర జయమ్మ, జార బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం కృషి



**ఇల్లందు, జనవరి 20, ప్రజాజ్యోతి:** ఇల్లందు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో వ్యవసాయ మార్కెట్ నిధుల ద్వారా రూ. 49 లక్షలతో నూతన భవనం, చైర్మన్ ఛాంబర్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆదాయం పెంచేందుకు ప్రతి ఒక్కవ్యాపారి సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో సబ్ మార్కెట్ యార్డ్ ల అనుమతుల కోసం అధికారులతో మాట్లాడి మంజూరయ్యేలా చూస్తానన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాం బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొల్లి రాజు, జారే సమ్మక్క, బానోత్ భావు సింగ్, జిగట వెంకన్న, భుక్యా శివలాల్, బానోత్ జింక్, గ్రేడ్ 3 కార్యదర్శి ఈ. నరేష్ కుమార్, సూపర్వైజర్ శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, మండల రాము, చిల్లా శ్రీనివాస్, సర్పంచులు పాయం స్వాతి, బానోత్ శారద, నాయకులు శివ, కాకటి భార్గవ్, సిబ్బంది రంజిత్, లక్ష్మయ్య, రవి, సందీప్ మునీర్, మోహనరావు, హరికృష్ణ, రమేష్, కార్తీక్, రమేష్, లక్ష్మీ, మధు విజయ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటవీ జంతు గణన ప్రారంభం

- పాల్గొన్న ఎఫ్ డి వో సుజాత



**చర్ల, జనవరి 20 :(ప్రజా జ్యోతి) :** చర్ల లో మంగళవారం ప్రతి నాలుగేళ్ల కు ఒకసారి జరిగే అటవీ జంతు గణన కార్యక్రమం ప్రారంభమయింది.అటవీ రేంజ్ పరిదిలోని సుబ్బంపేట బీట్ అటవీప్రాంతంలో జరిగిన జంతు గణన కార్యక్రమంలో భద్రాచలం ఎఫ్ డి వో సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ డి వో మాట్లాడుతూ మంగళవారం నుండి ఆరు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం అన్ని బీట్ లలో జరుగుతుందని వెల్లడించారు. మొదటి మూడు రోజులు మాంసాహార, తర్వాతి మూడు రోజులు శాఖాహార జంతువుల గణన ఉంటుందన్నారు. జంతువుల కాలి అడుగులు, పెంటికలు, చెట్లకు గీకిన అచ్చుల ద్వారా జంతు గణన జరుగుతుందన్నారు. చర్ల అటవీరేంజ్ పరిదిలో దుప్పులు, కొండగొర్రెలు, ఎలుగుబంట్లు, అడవి పందులు ఉన్నట్లు తమ సిబ్బంది గతంలో జరిపిన క్షేత్ర పరిశీలనలో వెల్లడయినట్లు తెలిపారు. అటవీ జంతువులను వేటాడవద్దని, వాటి పరిరక్షణలో బాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేసారు. ఇప్పటికే అరుదయిన జంతువులు కనుమరగవుతున్నందున వేటాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అటవీరేంజ్ అదికారి కృష్ణ, డిప్యూటీ రేంజ్ అదికారి హచ్యా, బీట్ ఆఫీసర్ బాలాజి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పన దినోత్సవం



**చర్ల, జనవరి 20:(ప్రజా జ్యోతి):** చర్లలో మంగళవారం త్రికూట దేవాలయం లో కొలువైయున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఉదయం 5 గంటలకు నగర సంకీర్తన 6:30గంటల నుం డి పంచామృతాలతో ఫల రసములతో అభిషేకము నిర్వహించారు . అభిషేకము అనంతరము పట్టు వస్త్రములు అమ్మవారికి అలంకరించి 10గంటల నుండి శ్రీ గాయత్రీ హోమము నిర్వహించారు . అనంతరం ప్రసాదం వితరణ చేయగా రాత్రి 6గంటలకి కుంకుమపూజ వాసవి నామ జపం, పంచ హారతులు, ఉయ్యాల సేవ అనంతరం తీర్థప్రసాదాలు అందించారు . ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులందరూ పాల్గొని శ్రీ వాసవి అమ్మ వారి కరుణ కటాక్షములకు పొందారు .

# ఘనంగా వాసవి మాత అత్మార్పణ దినోత్సవ వేడుకలు

- -అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, విశేష పూజలు
- -కుంకుమ పూజలో అధిక సంఖ్యలో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు
- -వాసవి మాతకు సారే, వడి బియ్యం సమర్పణ





**ఇల్లందు, జనవరి 20, ప్రజాజ్యోతి:** ఇల్లందు హరిహర క్షేత్రంలో కొలువైఉన్న వాసవి మాత ఆలయంలో మంగళవారం ఇల్లందు వాసవి క్లబ్, వాసవి వనితా క్రౌన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అమ్మవారి ఆత్మర్పణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు కటకం సత్యేంద్ర కుమార్ ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రాత కాలం నుండే అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, విశేష పూజలు జరిపారు. అనంతరం వాసవి వనిత క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య ఆధ్వర్యంలో కుంకుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కుంకుమ పూజలో ఇల్లెందు ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కుంకుమ పూజ అనంతరం అమ్మవారికి వడిబియ్యం, సారే అందజేశారు. కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలకు వాసవి క్లబ్ వారు లక్కీ డిప్ ను ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి అమ్మవారి పూజలో పెట్టిన పట్టు చీరను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జోన్ చైర్మన్ బోనగిరి రవి కిరణ్ మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి అహింస, ధర్మం, సామరస్యానికి ప్రతీక అని, అమ్మవారు సమాజాన్ని రక్షించడానికి చేసిన మహత్తర త్యాగమే ఆత్మార్పణం అని ఆమె త్యాగమే వైశ్యుల ఐక్యతకు, నీతి ధర్మాలకు నిత్య దీపమన్నారు. వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవానికి అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు, ఆర్య వైశ్య పెద్దలు, ఆర్యవైశ్య మహాసభ నాయకులు, వాసవి క్లబ్ ఆఫీసర్స్ కు ప్రత్యేకంగా హరిహర క్షేత్ర ఆలయ చైర్మన్ గందె సదానందం, డైరెక్టర్లు కండె రమేష్, పల్లెల చంద్రశేఖర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితా క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య, వాసవి క్లబ్ అధ్యక్షుడు కటకం సత్యేంద్ర కుమార్, ఆర్య వైశ్య మహాసభ మండల అధ్యక్షుడు పొద్దుటూరి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కారదర్శి యెలుగురి నగేష్, వాసవి క్లబ్ ఆఫీసర్లు చిదిరాల లింగయ్య, అర్వపల్లి రాధాకృష్ణ, వ్యామసాని జనార్ధన్, యెలుగురి మధు బాబు, సైఫా రాజశేఖర్, చంద్రుపట్ల రోశయ్య, బోనగిరి రవికిరణ్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు తీర్థాల నాగరాజు, బోనగిరి రమేష్, వనితా క్రౌన్ కార్యదర్శి, కోశాధికారిలు రాచర్ల వాణి, సముద్రాల ఉషారాణి, పల్లెర్ల చంద్రశేఖర్, తాటిపల్లి సుబ్బారావు, అను, గౌరీశెట్టి కృష్ణ, రాచర్ల కృష్ణ, మైలవరపు బసవయ్య, కటకం కృష్ణార్జునరావు, పొద్దుటూరి ఉమా మహేశ్వరరావు, శ్రీకాంత్, గ్రందె సురేష్, చందా చక్రదర్, తేలుకుంట్ల రజిని, పాబోలు కిరణ్, నాళ్ల భాను, పుల్లకండ సుబ్బారావు, కురివెళ్ల రాజేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని అడ్డుకోవటమే జిల్లాలను తగ్గించటం

- బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు



**చర్ల, జనవరి 20:(ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలు తగ్గించడం వల్ల అభివృద్ధిని అడ్డుకోవడమే అని చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు తీవ్రంగా విమర్శించారు.కెసిఆర్ పెట్టిన పథకాలు మార్చడం తప్ప కెసిఆర్ పెట్టిన పథకాలు అమలుచేయటం లేదు తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు చేయడం ప్రజలకు ఏంతో ఉపయోగం గా ఉంది అని అధికారులను ప్రజలకు దగ్గరగా చేసింది అని ఒకప్పుడు చర్ల నుండి ఖమ్మం వెళ్ళవలసి వచ్చేది అని కొత్తగూడెం జిల్లా అయిన తర్వాత ఆర్థిక భారం తగ్గి రెండు రోజులు పట్టే పని ఒక పూటలో జరిగి పోతున్నాయి అని అన్నారు .ప్రతీ జిల్లాకు ఒక కలెక్టర్ ఆఫీసు జిల్లా యస్ పి ఆఫీసు హస్పటల్స్ కట్టించడం జరిగింది అని కలెక్టర్ ఆఫీసులో ప్రజలు వారి పని కోసం అన్ని ఆఫీసులు తిరగకుండా కలెక్టర్ ఆఫీసులోనే ప్రజలకు కావలసి అన్ని ఆఫీసులు ఒకే చోట పెట్టి ప్రజలకు ఏంతో ఉపయోగపడతున్న జిల్లాలు తగ్గించి ప్రజలకు అధికారులను దూరం చేస్తారా అని జిల్లాలు మండలాలు రెవెన్యూ గ్రామాలు పెరగడం వలన రియల్ ఎస్టేట్ వ్యాపారం అభివృద్ధి చెందింది అని అన్నారు .ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది అని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసామని చెప్పుకుంటున్నా రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో గిరిజనలకు చేసింది ఏమి లేదు అని కెసిఆర్ 4 లక్షల 50 వేల ఎకరాల పోడు భూములకు లక్ష 50 వేల మంది గిరిజనలకు పట్టాలు ఇచ్చి రైతు బంధు కూడా ఇచ్చిన గొప్ప ముఖ్యమంత్రి కెసిఆర్ అని దళితులకు 10 లక్షలు దళిత బంధు ఇచ్చి దళిత యువత జీవనాధారం కలిపంచాడు అని బిసిలకు లక్ష రూపాయలు బిసి బంధు ఇచ్చి వెనుకబడిన బిసిలను ఆదుకున్నాడు అని రాష్ట్రం అభివృద్ధి చెందింది లేనిది ఒక భద్రాచలం నియోజకవర్గం చూస్తే చాలు అని ఈ రోడ్లుపై ప్రయాణ చేయాలంటే ప్రజలు బయపడుతున్నారు అని ఏన్నో యాక్సిడెంట్ లు మంచు పట్టినట్టే దుమ్ము అని అభివృద్ధి ఏమో కానీ ప్రజలకు దగ్గులు గొంతు ఎలర్జీ మాత్రం మిగిలాయి అని అన్నారు .భద్రాచలం నుండి చర్లకు రోడ్డు వేయించలేని వారు రాష్ట్రని ఏమి అభివృద్ధి చేస్తారని ప్రజల కూడ నిరాశతో ఉన్నారు అని ప్రజలను మోసం చేయకుండా 6 గ్యారంటీలు అమలు చెయ్యండి అని బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గ్యాస్ ఐదు వందలకు ,ప్రతి మహిళకు 2500 లు పెన్షన్లు, 4 వేలు కౌలు రైతులకు రైతు భరోసా హామీలు అమలు చేసి ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలి కాని ఎప్పుడు చూసినా కెసిఆర్ ని తిట్టడం బిఆర్ యస్ పార్టీ ని బొంద పెడతాం కాదు అని ప్రజలకు కావాల్సింది అభివృద్ధి అని అన్నారు .

## ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ గా క్రాంతి కుమార్

- సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా కోటేశ్వరరావు నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్



**కొత్తగూడెం సింగరేణి, జనవరి 20 – ప్రజాజ్యోతి:** సింగరేణిలో నూతనంగా ఏర్పాటైన సత్తుపల్లి ఏరియా ప్రస్తుత వైస్ ప్రెసిడెంట్ తీగల క్రాంతి కుమార్ ను ఐఎన్టియుసి సెంట్రల్ కోర్ కమిటీ జాయింట్ జనరల్ సెక్రటరీగా , సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా కోటేశ్వరరావును నియమిస్తున్నట్టు ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఐఎన్టీయూసీ యూనియన్ ను మరింత బలోపేతం చేయడంతో పాటు , కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రతి కార్మికుడికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి , వారి సమస్యలను యాజమాన్య దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను సమర్థంగా నిర్వర్తించి యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. క్రాంతి కుమార్ , కోటేశ్వర్ రావులు తమపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన యూనియన్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవ రెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ రజాక్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా, కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, భద్రతా ప్రమాణాల మెరుగుదల కోసం యూనియన్ తరపున నిరంతరం పోరాటం చేస్తానని తెలియజేశారు.

# సీఎం కప్ నుంచి ఉపాధి హామీ వరకు... దమ్మపేటలో ఎమ్మెల్యే జారే దూకుడు

♦ అభివృద్ధి పనులకు శ్రీకారం... గాంధీ పేరుకు రక్షణగా నిరసన






**దమ్మపేట, జనవరి 20 (ప్రజాజ్యోతి):** సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభం నుంచి కోట్ల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపన, ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడంపై నిరసన ర్యాలీ వరకు... దమ్మపేట మండలంలో గౌరవ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం విస్తృతంగా పర్యటిస్తూ రాజకీయంగా, అభివృద్ధి పరంగా స్పష్టమైన సందేశం ఇచ్చారు. ముందుగా గండుగులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామీణ యువతీ యువకులు, విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. అనంతరం అంకంపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో రూ.1.60 కోట్ల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి, అలాగే రూ. 80 లక్షలతో ఉపాధ్యాయుల సౌకర్యం కోసం ప్రత్యేక గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గిరిజన విద్యార్థినులకు మెరుగైన విద్యా, వసతి సౌకర్యాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.తదుపరి దమ్మపేట మండల కేంద్రంలో టీపీసీసీ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వాసం రాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాకా రమేష్, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు.

›› **ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగింపుపై తీవ్ర నిరసన**

ఉపాధి హామీ పథకం పేరులో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించిన కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ, దమ్మపేట మండల కేంద్రంలోని వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వై.ఎస్.ఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, అనంతరం దమ్మపేట ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కొనసాగించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి 100 రోజుల ఉపాధి హామీ కల్పించిందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం గాంధీ పేరును తొలగించడం ద్వారా గ్రామీణ ప్రజల హక్కులను దెబ్బతీస్తోందని విమర్శించారు. తక్షణమే మార్పులను రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో తోట దేవి ప్రసన్న, చీకటి కార్తీక్, వాసం రాణి, మద్దిశెట్టి సత్యప్రసాద్, పగడాల రమాదేవి–రాంబాబు, కాకా రమేష్, జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్లీపర్ బస్సు బోల్తా...

♦ 12 మందికి గాయాలు... తప్పిన పెను ప్రమాదం




**దమ్మపేట, జనవరి 20 (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలం గట్టుగూడెం వద్ద శుక్రవారం తెల్లవారుజామున కె.వి.ఆర్ ట్రావెల్స్ కు చెందిన స్లీపర్ బస్సు బోల్తా పడిన ఘటనలో 12 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో పెను ప్రమాదం తప్పింది. రాజమండ్రి నుంచి హైదరాబాద్‌కు సుమారు 43 మంది ప్రయాణికులతో వెళ్తున్న కె.వి.ఆర్ ట్రావెల్స్ స్లీపర్ బస్సు, అశ్వారావుపేట దాటి సుమారు 20 కిలోమీటర్లు వెళ్లిన తర్వాత గట్టుగూడెం వద్దకు చేరుకునే సమయంలో బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 12 మందికి గాయాలు కాగా, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను పోలీస్ వాహనాలు, అంబులెన్సుల ద్వారా సమీప ఆసుపత్రులకు తరలించారు. మిగిలిన ప్రయాణికులు సురక్షితంగా బయటపడినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# దమ్మపేటలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

♦ ఘనంగా నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్





**దమ్మపేట, జనవరి 20 (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని పూలు, విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం ఆరు గంటల నుండి అమ్మవారికి పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. అనంతరం ఉదయం ఎనిమిది గంటల నుంచి 102 మంది మహిళలతో సామూహిక కుంకుమ పూజలు జరగగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. వాసవి మాత మూల విగ్రహానికి పోకూరి వెంకట సుబ్బారావు జ్ఞాపకార్థం, ఆయన కుమారులు పోకూరి కృష్ణ ప్రసాద్, మల్లికార్జున గుప్తాలు లక్ష రూపాయల విలువైన వెండి కిరీటం, వెండి వస్తువులను ఆలయ కమిటీకి అందజేశారు. అనంతరం భక్తులందరికీ నారాయణ సేవ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రాంభద్రం, ధారా ప్రసాద్, పైడి వెంకటేశ్వరరావు, ధారా యుగంధర్, దారా మల్లికార్జున రావు, లక్ష్మి నారాయణ, ప్రదీప్, పోసి, వినోద్, సురేష్, కొలిశెట్టి ప్రదీప్ జగదీష్, పుల్లారావు, సాయిరాం, వెంకటేశ్వరరావు, దారా తాత రావు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

♦ కాంగ్రెస్ పార్టీ మండల మహిళ నాయకురాలు కట్టా అమ్మాజీ



**చర్ల, జనవరి 20: (ప్రజాజ్యోతి):** చర్ల మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలేని రుణాలను మహిళా సంఘాలకు అందచేస్తుందని చర్ల మండల కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు, కట్ట అమ్మాజీ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మాట్లాడుతూ మహిళ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను చెక్కుల రూపంలో, ఇతర రూపం లోన్లను మండల మహిళలకు అందిస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ చీరలతో పాటుగా మహిళలను అన్ని రంగా ల్లోనూ కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముమ్మందుకు సాగుతుందని పేర్కొన్నారు. మారుమూల ఏజెన్సీ గిరిజన గ్రామ ప్రాంతాలను అభివృద్ధి పదంలో నడిపించేందుక భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహబూబాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సైతం భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నరని తెలిపారు. అదేక్రమంలో ఇందిరమ్మ గృహాలు రానున్న రెండో విడతలో నిరుపేదలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పారదర్శకంగా వ్యవహరిస్తుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు.


# మన ప్రాంతం అంటే ఆయనకు ఎనలేని ప్రేమ.. కుంజా వినోద్....సర్పంచ్ జగన్నాధపురం

♦ వైభవంగా కుంజా సంతోష్ వివాహ వార్షికోత్సవ వేడుకలు



**ములకలపల్లి, జనవరి 20, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క వ్యవహారాలను చూస్తూ రాజధానిలో ఉంటున్న సంతోష్ అన్న కు ఈ ప్రాంతం అంటే ఎంతో ఇష్టమని అటువంటి సంతోష్ వివాహ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం ఆనందంగా ఉందని జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్ అన్నారు. మంగళవారం సంతోష్ జన్మదిన వేడుకలు సందర్భంగా మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు గర్భిణీ మహిళలకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతోష్ హైదరాబాదులో ఉంటున్న ఈ ప్రాంతం మీద ఆయనకున్న ప్రేమ ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్ల రామ్మోహన్ రావు, మంగపేట వైద్యాధికారి సాయి కళ్యాణ్, పాత గంగారం సర్పంచ్ సోడియం చైతన్య, చిరుమప్ప, కుంజ నవీన్, సున్నం రమేష్, గోగ్గేలా చంద్రం, భాను, నారాయణ పలువురు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నక్సలైట్ల సామగ్రి స్వాధీనం



**చర్ల, జనవరి 20: (ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ లో నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా, నారాయణపూర్ జిల్లాలోని ఓర్చా, రైనార్ మరియు ధనోరా ప్రాంతాలలో నారాయణపూర్ పోలీసులు, ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐ టి బి పీ ) సంయుక్త బృందం ఇంటెన్సివ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించింది. ఐ టి బీ పీ 29వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ దుష్యంత్ రాజ్ జైస్వాల్, డిప్యూటీ కమాండింగ్ ఆఫీసర్ వికాస్ పచార్ మరియు కంపెనీ కమాండర్ గుంజన్ కుమార్ నేతృత్వంలో, సి సామ్వే క్యాంప్ రైనార్, డి సామ్వే క్యాంప్ ఓర్చా ఇ సామ్వే క్యాంప్ ధనోరా బృందాలు ఓంగర్, భట్బేరా , అస్నార్ దిశలో ఆపరేషన్ నిర్వహించాయి. సెర్చ్ ఆపరేషన్ సమయంలో, నక్సలైట్ల వస్తువులను భట్బేరా అస్నార్ అటవీ ప్రాంతాల నుండి స్వాధీనం చేసుకున్నారు. ఈ వస్తువులలో ఏడు బ్యాటరీలు, ఒక మోటరోలా మ్యాన్‌ప్యాక్ సెట్, రెండు మల్టీమీటర్లు, మూడు పటాకులు, రెండు సర్క్యూట్ బోర్డులు, ఒక ఫిలిప్స్ టీవీ రిమోట్ ఇతర ఎలక్ట్రికల్ వైరింగ్ ఎలక్ట్రానిక్ పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారు.

## మావోయిస్టుల ఆయుధ డంప్ స్వాధీనం



**చర్ల, జనవరి 20: (ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని ధమ్తారి జిల్లాలో నక్సల్ నిర్మూలన ప్రచారం సమర్థవంతంగా జరుగుతోంది. ఈ ప్రచారం కింద నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో నిఘా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా పోలీసులు నిరంతర శోధన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.జనవరి 2026లో లొంగిపోయి, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ధమ్తారి పోలీసుల లొంగుబాటు పునరావాస విధానంతో ప్రభావితమై, మావోయిస్టుల భావజాలాన్ని త్యజించి, జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చిన రూ. 5 లక్షల రివార్డుతో ఉన్న మహిళా నక్సలైట్ భూమిక అలియాస్ గీత అలియాస్ లత అలియాస్ సోమారి ఇచ్చిన ముఖ్యమైన సమాచారం సూచనల ఆధారంగా మావోయిస్టులు దాచిపెట్టిన ఆయుధాల డంప్ ను మంగళవారం స్వాధీనం చేసుకున్నారు.లొంగిపోయిన మహిళా నక్సలైట్ అందించిన సమాచారం మేరకు, డి ఆర్ జి ధమ్తారి ప్రత్యేక నక్సలైట్ శోధన ఆపరేషన్‌ను ప్రారంభించారు, ఈ సమయంలో మావోయిస్టులు తవ్విన గొయ్యిలో దాచిన ఆయుధాల నిల్వను దౌద్‌పండ్రిపాణి అటవీ ప్రాంతం నుండి స్వాధీనం చేసుకున్నారు. భద్రతా దళాలు గుర్తించకుండా ఉండటానికి మావోయిస్టులు ఆయుధాలను ఆకులు సహజ పదార్థాలతో కప్పి లోతైన గొయ్యిలో దాచిపెట్టారు. ఈ స్వాధీనం నక్సల్ వ్యతిరేక ప్రచారంలో ధమ్తారి పోలీసులు డి ఆర్ జి లకు గణనీయమైన విజయంగా భావిస్తున్నారు. ఈ చర్య మావోయిస్టుల కార్యకలాపాలను బలహీనపరిచే దిశగా ఒక ప్రధాన అడుగును సూచిస్తుంది అని అంతేకాకుండా నక్సల్ ప్రభావిత ప్రాంతాలలో లొంగుబాటు పునరావాస విధానం సానుకూల మార్పును తీసుకువస్తోందని అని అధికారులు భావిస్తున్నారు .మావోయిస్టుల ఆయుధ డంప్ నుండి స్వాధీనం చేసుకున్న పదార్థాల వివరాలు ఎస్ ఎల్ ఆర్ 7.62 ఏం ఏం ఆటోమేటిక్ రైఫిల్ – ఒక సీలింగ్ తో రెండు ఖాళీ ఎస్ ఎల్ ఆర్ మ్యాగజైన్‌లు , 12 బోర్ గన్ – ఒకటి సీలింగ్ , భర్మార్ తుపాకీ ఒకటి ముక్క, సీలింగ్ లను స్వాధీనం చేసుకున్నారు .

## గుండెపోటుతో సిఆర్పిఎఫ్ ఏఎస్ఐ మృతి

**చర్ల, జనవరి 20: (ప్రజా జ్యోతి ):** చర్లలో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పోలీస్ స్టేషన్ లో కమ్యూనికేషన్ విభాగంలో ఏ.ఎస్.ఐ గా పని చేస్తున్న వజ్జా. రవీందర్ (50) చర్లలో మరణించాడు.ఇందుకు సంబంధించిన వివరాలు ప్రకారం వజ్జా. రవీందర్ విధి నిర్వహణలో భాగంగా మంగళవారం చర్ల వచ్చి బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి హోటల్లో భోజనం చేస్తూ కుప్పకూలిపోయాడు. గమనించిన తోటి సిబ్బంది ,యాజమాన్యం హుటా,హుటిన చర్ల ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. డాక్టర్ సాయి వర్ధన్ వైద్య పరీక్షలు నిర్వహించి రవీందర్ గుండెపోటుతో మరణించాడని తెలిపారు. చర్ల పోలీసులు పోస్టుమార్టం నిర్వహించి రవీందర్ స్వగ్రామమైన లక్ష్మీదేవి పల్లికి మృతదేహాన్ని తరలించారు. రవీందర్ కు ఇద్దరు పిల్లలు, భార్య ఉన్నారు.



# ప్రైవేట్ ల్యాబ్‌లకు రోగులను పంపిస్తే కఠిన చర్యలు

- **గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి: పీవో రాహుల్**



**భద్రాచలం, జనవరి 20,ప్రజాజ్యోతి :** భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు వచ్చే రోగులకు ఆసుపత్రిలోనే ఉన్న ల్యాబ్‌లో వైద్య పరీక్షలు నిర్వహించాలని, బయట ప్రైవేట్ ల్యాబ్‌లకు పంపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ హెచ్చరించారు.మంగళవారం భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలను పీవో రాహుల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్, ప్రసూతి గది, అవుట్‌పేషెంట్ విభాగం, అల్ట్రాసౌండ్ స్కానింగ్ గది, మందుల నిల్వ గది, అలాగే రోగులకు అందుతున్న స్కానింగ్ సేవలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ, మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల నుంచి వివిధ వ్యాధులకు చికిత్స పొందేందుకు వచ్చే రోగులకు సరైన వైద్యం అందించి, అవసరమైన మందులు అందజేయాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలను వారి గ్రామాల నుంచి అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తీసుకువచ్చి, ప్రసవం పూర్తయ్యే వరకు తల్లి, శిశువుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.తల్లితో పాటు శిశువుకూ సక్రమమైన వైద్య చికిత్సలు అందించాలని, పీహెచ్‌సీ పరిధిలో పనిచేసే సిబ్బంది గర్భిణీ స్త్రీలకు నెలసరి వైద్య పరీక్షలు ఏ విధంగా చేయించుకోవాలో అవగాహన కల్పించాలని ఆదేశించారు.అలాగే ఆసుపత్రి పరిసరాలు, వార్డులను ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆసుపత్రి ముందు అధిక సంఖ్యలో ప్రైవేట్ అంబులెన్సులు నిలిపివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన పీవో, ఆర్టీవో ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి ప్రైవేట్ అంబులెన్సులు నడిపే డ్రైవర్ల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించాలని, అర్హతలు లేదా అనుభవం లేని వారైతే అంబులెన్సులను సీజ్ చేయాలని ఆర్టీవోను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏడీఎంహెచ్ఓ సైదులు, పర్యవేక్షకుడు రామకృష్ణ, ఆర్టీవో సంఘం పుల్లయ్య, డాక్టర్లు మల్లేష్, రాజశేఖర్ రెడ్డి, దేవరాజ్, ప్రతాప్, సంతోష్, డీపీఎంఓ పాయం శ్రీనివాస రావు, ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 23వ పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

- **పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్**




**భద్రాచలం, జనవరి 20,ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ అన్నారు.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 23, 24, 25 తేదీల్లో ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న 23వ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంక్షేమ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు కావడం లేదని విమర్శించారు. ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం కేటాయిస్తున్న డైట్ చార్జీలు సరిపోవడం లేదని, విద్యారంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో పాఠశాల విద్యను గాడిలో పెట్టేందుకు ఎంఈఓ, డీఈవో, డిప్యూటీ డీఈవో వంటి రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి తక్షణమే స్పందించాలని కోరారు. జనవరి 23న వేలాది మంది విద్యార్థులతో భారీ ప్రదర్శనతో పాటు బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని 23వ పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జార్జి, ప్రవీణ్, సందీప్, శివ పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి: పీవో బి. రాహుల్

**భద్రాచలం, జనవరి 19,ప్రజాజ్యోతి :** మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల నుంచి ఎంతో నమ్మకంతో తమ సమస్యలను విన్నవించడానికి వచ్చే గిరిజనులకు సత్వర న్యాయం జరిగేలా, అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆదేశించారు.సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఆదివాసీ గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి ఆయన వినతిపత్రాలను స్వీకరించారు. సమర్పించిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపిస్తూ, దర్బార్‌లో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించాలని, అలాగే దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను గ్రామాల వారీగా నివేదికల రూపంలో ఐటీడీఏ కార్యాలయానికి అందజేయాలని సూచించారు.గిరిజనులు సమర్పించిన అన్ని వినతిపత్రాలను సంబంధిత యూనిట్ అధికారులు గ్రామాల వారీగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అమలులో ఉన్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని పీవో ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్సీఓ గురుకులం అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏడీఎంహెచ్ఓ సైదులు, ఏపీఓ పవర్ వేణు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, పీవీటీజీ అధికారి గన్యా, డీటీఆర్ఓ ఎఫ్ఆర్ లక్ష్మీనారాయణ, డీఎం జీసీసీ సమ్మయ్య, మేనేజర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చమనడం రాజ్యాంగ విరుద్ధం

- **బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి మానె రామకృష్ణ**



**భద్రాచలం, జనవరి 20,ప్రజా జ్యోతి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ హింస, దౌర్జన్యాలను ప్రోత్సహిస్తున్నట్లు బీఆర్ఎస్ జెండా దిమ్మెలను, గద్దెలను కూల్చివేయడం రాజ్యాంగ విరుద్ధమని బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి మానె రామకృష్ణ అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు విశేష ఆదరణ చూపారని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 45 శాతం వరకు బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ విజయాన్ని తట్టుకోలేకే బీఆర్ఎస్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.2029 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, భవిష్యత్ రాజకీయాల్లో బీఆర్ఎస్‌కే తెలంగాణ ప్రజలు మళ్లీ అధికార పగ్గాలు అప్పగిస్తారని మానె రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు.

# ఆవుల మందపై పెద్దపులి దాడి..?




- పాదముద్రలు సేకరించి నిర్ధారణకు వచ్చిన అటవీ అధికారులు

**అశ్వారావుపేట, జనవరి 20,ప్రజా జ్యోతి :** మండలంలోని కావడిగుండ్ల గ్రామ సరిహద్దు అటవీ ప్రాంతంలో ఓ గిరిజన రైతుకు చెందిన ఆవు, దూడపై పెద్దపులి దాడి చేసినట్టు ఆధారాలు కనిపించడంతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే కావడి గుండ్ల గ్రామానికి చెందిన రైతు సోడెం నాగేశ్వరరావు తనకున్న పశువులను గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న జామాయిల్ తోటలో ప్రతిరోజు కట్టేస్తూ ఉంటాడు. యధావిధిగా సోమవారం రాత్రి పశువుల కట్టేసి రైతు ఇంటికి వెళ్లి మంగళవారం ఉదయం మేతకు వదిలేందుకు రాగ అక్కడ ఉన్న ఆవుల మందలో ఒక ఆవు మెడ పై తీవ్రగాయంతో మృత్యువాత పడినట్లు గమనించాడు. పశువుల మందను కట్టేసిన కొద్ది దూరంలో మరో దూడ చనిపోయి కనిపించింది. దీంతో ఆందోళన చెందిన రైతు తన పశువులమందపై పెద్దపులి దాడి చేసి ఉంటుందని అనుమానంతో స్థానికులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థలానికి వచ్చి పులి సంచరించినట్లు పాదముద్రలు గుర్తించి, అటవీ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ రేంజర్ మురళీకృష్ణ సిబ్బంది కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి పులి పాదముద్రలుగా నిర్ధారించటంతో గ్రామస్తులు భయం గుప్పెట్లో బిక్కుబిక్కుమంటున్నారు. రాత్రి వేళల్లో ఇళ్లలో నుంచి బయటకు రావద్దని.. పశువుల మంద, వ్యవసాయ బావుల వద్దకు ఒంటరిగా వెళ్లవద్దని అప్రమత్తంగా ఉండాలని అటవీఅధికారులు సూచిస్తున్నారు.



## ప్రజాస్వామ్యానికి ప్రతిబింబం ప్రజాజ్యోతి

- తహసీల్దార్ రామ్ నరేష్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



**దమ్మపేట, జనవరి 20 (ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండల తహసీల్దార్ శ్రీ రామ్ నరేష్ చేతుల మీదుగా ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల ప్రజాజ్యోతి రిపోర్టర్ బెల్లంకొండ రామారావు, మండల గిర్దావార్లు భిక్షమయ్య, వీరాస్వామి, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీ రామ్ నరేష్ మాట్లాడుతూ, ప్రజాజ్యోతి పత్రిక ప్రజాసమస్యలను నిర్భయంగా, నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకువెళ్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తోందని అన్నారు. గ్రామీణ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో ప్రజాజ్యోతి పాత్ర అనిర్వచనీయమని ప్రశంసించారు. పత్రిక మరింత ప్రజాదరణ పొందుతూ నిరంతరం ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు.

## పక్షవాతం బాధతో వ్యక్తి ఆత్మహత్య

**దమ్మపేట, జనవరి 20 (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలం వడ్లగూడెం గ్రామంలో పక్షవాతం వ్యాధితో బాధపడుతున్న ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నరదాల సత్యనారాయణ (55) గత కొన్నేళ్లుగా పక్షవాతం వ్యాధితో చికిత్స పొందుతున్నాడు. వ్యాధి నయం కాకపోవడంతో మానసిక ఒత్తిడికి లోనై జీవితం మీద విరక్తి చెందినట్లు తెలిసింది. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం మద్యం సేవించిన స్థితిలో తెలియని క్రిమిసంహారక మందు సేవించాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. మృతుని కుమారుడు నరదాల మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దమ్మపేట పోలీసులు తెలిపారు.

## కార్మికులందరం ఐక్యతతో ముందుకెళ్దాం

- ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మన బాధ్యత... ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్.కె జబ్బార్
- గ్రామపంచాయతీ కార్మికుడు మిడియం ముత్యాల కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

**ములకలపల్లి, జనవరి 20, ప్రజాజ్యోతి:** ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకుంటూ మనం అందరం ఐక్యతతో ముందుకు వెళదామని ఏఐటియుసి మండల కార్యదర్శి ఎస్ కె జబ్బార్ అన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన పాత గంగారం గ్రామపంచాయతీకి చెందిన మిడియం ముత్యాలు కుటుంబ సభ్యులను మంగళవారం ఏఐటీయూసీ నాయకులు వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ముత్యాలు దశ దిశ కర్మల నిమిత్తం 50 కేజీల బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కార్మికులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఒకరికి ఒకరు సహాయంగా, అండగా నిలిచి మనకు తోచిన సహాయం అందించి భాధిత కుటుంబాలకు అండగా నిలబడదామన్నారు. ఆపదలో ఉన్న కార్మికులలో కుటుంబాన్ని పరామర్శించడం ద్వారా వారికి మనం ఉన్నామన్న మనోధైర్యం కల్పించవచ్చని అందుకు మనందరం కృషి చేద్దామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గద్దల మహేష్, చాప వెంకటేష్, చిట్టిబాబు, కొరస పొట్టి, కుంజా రవి, రాము, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి కేరాఫ్ గా తెలంగాణ

- -రూ. 2.22 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- -సీయంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- -స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ











**ఇల్లందు, జనవరి 20, ప్రజాజ్యోతి:** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణ నిలుస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 6, 8, 9, 10, 12, 15, 16, 17, 18 వార్డులలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని, కేవలం అభివృద్ధి కార్యక్రమాలు కాగితాలకే పరిమితమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పేదలు వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహా నిధితో అండగా ఉంటున్న ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలోని ప్రతి అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని మహిళలందరూ ఆర్థికంగా బలోపేతంగా అయ్యేందుకు ఇందిరా మహిళ శక్తి సంబురాలలో భాగంగా రుణాలను మంజూరు చేసి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నప్పటికీ ప్రజలు వాటిని నమ్మే పరిస్థితిలో లేరని గుర్తు చేశారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం సీఈఆర్ క్లబ్ లో ఇల్లందు పట్టణ, మండలంలో 40 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ. లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిదంగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మరణించిన 2 గేదెల యజమానులకు రూ. 80వేల నష్టపరిహార చెక్కులను విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో గల మెప్మా కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబురాలలో భాగంగా 312 మహిళ స్వయం సహాయక సంఘాలకు రూ. 95,35,570 ల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్లు యదలపల్లి అనసూయ, దమ్మాలపాటి వెంకటేశ్వరావు, మాజీ వైస్ చైర్మన్లు పులిగండ్ల మాధవరావు, సయ్యద్ జానిపాషా, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, ఇల్లందు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, ఎస్ కె. జానిపాషా, మున్సిపల్ ప్రత్యేక అధికారి కాశయ్య, మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, తహసీల్దార్ కోట రవికుమార్, సర్పంచులు పాయం లలిత, తాటి యశోద, మోకాళ్ళ లావణ్య కృష్ణ ప్రసాద్, మెచ్చా సాయమ్మ, బానోత్ శారద, వల్లాల మంగమ్మ, ధనసరి స్రవంతి, సనప సావిత్రి, పాయం స్వాతి, నాయకులు అంకెపాక నవిన్, కమల్ కోరి, సుదర్శన్ కోరి, గుడివాడ వీరభద్రం, గోచికోండ శ్రీదేవి, గోచికొండ సత్యనారాయణ, గొపగాని రాజు, పూనెం సురేందర్ కాకటి భార్గవ్, తాటి భిక్షం, ధనసరి రాజు, అరెం కిరణ్, పడిగ సంపత్, దండుగుల శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.